


దిన పత్రిక
# తొలి సమయం
వాస్తవమే గమ్యం.. గమనం...

సంపుటి : 02 సంచిక : 180 శనివారం 05-07-2025 ఎడిటర్ : వేముల అయోధ్య రాములు పేజీలు : 4 వెల : 5 రూ/..

### నిరుద్యోగుల కష్టాలు
## కనబడట్లేదా?
### నియామకాలపై నిలదీస్తే అరెస్టు చేస్తారా?: కేటీఆర్



అధికారంలోకి వచ్చాక ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలిస్తామని రాహుల్‌గాంధీ పదే పదే చెప్పారని, ఈ విషయమై నిలదీసేందుకు వస్తే నిరుద్యోగులను అరెస్టు చేస్తారా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. ఇందిరమ్మ రాజ్యంలో సచివాలయం తలుపులు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఊదరగొట్టిన సీఎం రేవంత్‌రెడ్డికి నిరుద్యోగుల కష్టాలు కనబడడం లేదా? అని 'ఎక్స్' వేదికగా శుక్రవారం నిలదీశారు. ఏడాదిన్నరలో పదివేల ఉద్యోగాల నోటిఫికేషన్లైనా ఇవ్వకుండా నిరుద్యోగులకు కాంగ్రెస్ వెన్నుపోటు పొడిచిందని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ సర్కార్ ద్రోహాన్ని గడప గడపకు తీసుకువెళ్తామని, నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తుందని తెలిపారు. కాగా, సిగాచీఫ్యాక్టరీ పేలుడులో మృతి చెందినవారి పట్ల రేవంత్ సర్కార్ వ్యవహరిస్తున్న తీరు అమానవీయమని, కార్మికుల మృతదేహాలను అట్టపెట్టల్లో తరలించడం దారుణమని కేటీఆర్ పేర్కొన్నారు. ఉపాధి కోసం వచ్చి చనిపోయిన కార్మికులకు కనీస గౌరవం ఇవ్వలేరా? అని ప్రశ్నించారు.

# ఈసారి సెంచరీ !

**వంద సీట్లు గెలుస్తాం.. మళ్లీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తాం.. ఒక్కటి తగ్గినా నాదే బాధ్యత**

- మూడేళ్ల ముందే నేను మీకు అందరికీ హామీ ఇస్తున్నా
- తెలంగాణ నుంచి ఈసారి 15 మంది ఎంపీల్ని ఢిల్లీకి పంపుతాం
- పెరగనున్న ఎంపీ, ఎమ్మెల్యే సీట్లు.. కొత్తగా 80 మందికి టికెట్లు
- రిజర్వేషన్లతో 60 మంది వరకూ మహిళలు అసెంబ్లీలోకి
- స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తల గెలుపు బాధ్యత నాదే
- ఏడాదిలోనే 60 వేల ప్రభుత్వ ఉద్యోగాలు ఇచ్చాం.. ఒక్కటి తగ్గినా
- ఎల్బీ స్టేడియంలో కాళ్ల ముందు క్షమాపణ చెప్పి బయటకు వెళతా
- విష ప్రచారం చేస్తున్న బీఆర్ఎసపై సోషల్ మీడియాలో యుద్ధం
- సామాజిక న్యాయ భేరి సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 4:** "మూడేళ్ల ముందే హామీ ఇస్తున్నా..! రాబోయే ఎన్నికల్లో 100 ఎమ్మెల్యే సీట్లను గెలుస్తాం. ఇక్కడ మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. వంద సీట్లలో ఒక్కటి తగ్గినా నాదే బాధ్యత. తెలంగాణ నుంచి 15 మంది ఎంపీలను ఢిల్లీకి పంపుతాం. ఢిల్లీలో ప్రభుత్వ ఏర్పాటుకు మావంతు సహకారం అందిస్తాం" అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిన పూనారు. ఈసారి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని 2023 సెప్టెంబరు 17న రంగారెడ్డి జిల్లాలో మాట ఇచ్చామని, ఇచ్చినట్లే.. డిసెంబరులో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేశామని గుర్తు చేశారు. ఎల్బీ స్టేడియంలో శుక్రవారం నిర్వహించిన కాంగ్రెస్ సామాజిక న్యాయ సమర భేరి సభలో 31 నిమిషాలపాటు ఆయన మాట్లాడారు. "చాలామంది నాయకులకు ఒక భయం ఉంది. తమ నియోజకవర్గానికి ఎవరో ఎమ్మెల్యేగా వచ్చారని, భవిష్యత్‌లో తమ పరిస్థితి ఏమిటన్న ఆందోళన చాలామంది నాయకులకు ఉంది. అయితే, వచ్చే ఎన్నికలనాటికి సీట్లు పెరగబోతున్నాయి. 119 నియోజకవర్గాలు 153 కాబోతున్నాయి. పార్లమెంట్ సీట్లు పెరగనున్నాయి. ప్రస్తుతం కాంగ్రెస్ తరపున 60–70 మందే ఎమ్మెల్యేలున్నారు. రాబోయే రోజుల్లో కొత్తగా మరో 80 మందికి టికెట్లు ఇచ్చే అవకాశం ఉంది. యువతకు మాట ఇవ్వదల్చుకున్నా. ప్రజల్లో ఉండండి.. కొట్లాడండి. ప్రజాసేవ చేయండి. మీరు అడగాల్సిన పనిలేదు. ఢిల్లీకి వెళ్లాల్సిన పనిలేదు. మీ టికెట్ మీ ఇంటికే వస్తుంది. దారి ఖర్చులిచ్చి మరీ మిమ్మల్ని గెలిపించే బాధ్యత కాంగ్రెస్ పార్టీ తీసుకుంటుంది. మహిళా రిజర్వేషన్ రాబోతోంది. 60 మంది దాకా మహిళలు అసెంబ్లీలో ఉండబోతున్నారు. వారిలో ఐదారుగురు మంత్రులవుతారు. ప్రజల్లో ఉండే ఆడబిడ్డలను ప్రోత్సహించి టిక్కెట్లిచ్చి గెలిపించుకునే బాధ్యత కాంగ్రెస్ తీసుకుంటుంది" అని అన్నారు. ఎమ్మెల్యే, ఎంపీల ఎన్నికలు అయిపోయాయని, ప్రాణసమానులైన కార్యకర్తల ఎన్నికలు ఉన్నాయని, వాటిలో మిమ్మల్ని గెలిపించే బా?ధ్యత తనదని, సోదరుడిగా మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నూటికి నూరు శాతం కాంగ్రెస్ కార్యకర్తలకు న్యాయం జరుగుతుందని, అన్ని పదవులూ భర్తీ చేసే వరకూ విశ్రమించేది లేదని చెప్పారు.

### గోదావరి నీళ్లను ఏపీ
## దోచుకుంటే ఊరుకోం
**నిరుద్యోగుల అరెస్టు అప్రజాస్వామికం: హరీశ్‌రావు**



**హైదరాబాద్, జూలై 4 :** "బనకచర్ల పేరిట గోదావరి నీళ్లను ఏపీ దోచుకుంటుంటే చూస్తూ ఊరుకోం. ప్రాంతేతరుడు ద్రోహం చేస్తే పొలిమేర దాకా తరిమికొడతాం. ఈ ప్రాంతం వాడే ద్రోహం చేస్తే ప్రాణంతోనే పాతర వేస్తాం" అని మాజీ మంత్రి హరీశ్‌రావు పేర్కొన్నారు. బీఆర్ఎసకు తెలంగాణ ప్రయోజనాలే ముఖ్యమని స్పష్టం చేశారు. పోలవరం, పోతిరెడ్డిపాడు, పులిచింతల వంటి అక్రమ ప్రాజెక్టులను నిరసిస్తూ 20ఏళ్ల కిందట ఇదే రోజున (2005 జూలై 4న) మంత్రి పదవులకు రాజీనామాలు చేశామని గుర్తు చేశారు. "పదవులకు రాజీనామాలు చేయడం మాత్రమే కాదు.. పేగులు తెగే దాకా కొట్లాడతాం. తెలంగాణకు అన్యాయం జరగకుండా కాపలా ఉంటూ.. కంటికి రెప్పలా కాపాడుకుంటాం" అని పేర్కొన్నారు. చలో సచివాలయం కార్యక్రమానికి పిలుపునిచ్చిన నిరుద్యోగులు, విద్యార్థిసంఘాల నాయకులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమన్నారు. ఇది కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని ధ్వజమెత్తారు.



# బీజేపీకి మహిళా బాస్!
### రేసులో నిర్మల, పురందేశ్వరి, వనతీ శ్రీనివాసన్?

**న్యూఢిల్లీ, జూలై 4:** బీజేపీ జాతీయ అధ్యక్ష పదవి తొలిసారి మహిళను వరించే అవకాశముంది. ఈ పదవికి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, ఆంధ్రప్రదేశ్ బీజేపీ మాజీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి, బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలు వనతీ శ్రీనివాసన్ పేర్లు ప్రముఖంగా వినిపిస్తున్నాయి. ఈ ముగ్గురు నేతలూ దక్షిణాదికి చెందినవారు కావడం విశేషం. వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని భావిస్తున్న నేపథ్యంలో మహిళా నాయకత్వం వైపు పార్టీ అగ్రనేతలు మొగ్గు చూపుతున్నట్టు సమాచారం. పార్టీ ప్రయోజనాల దృష్ట్యా మహిళా నాయకత్వానికి ఆరెస్సెస్ కూడా మద్దతు ఇస్తున్నట్టు సంబంధిత వర్గాలు చెబుతున్నాయి. మహారాష్ట్ర, హరియాణా, ఢిల్లీ వంటి రాష్ట్రాల ఎన్నికల్లో బీజేపీ విజయంలో మహిళా ఓటర్లు కీలక పాత్ర పోషించిన విషయాన్ని గుర్తు చేస్తున్నారు. పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పదవీకాలం 2023 జనవరిలోనే ముగిసింది. గతేడాది లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో ఆయన పదవీ కాలాన్ని 2024 జూన్ వరకు పొడిగించారు. అధ్యక్ష రేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ముందు వరుసలో ఉన్నారు. ఇటీవల పార్టీ ప్రధాన కార్యాలయంలో ప్రస్తుత బీజేపీ అధ్యక్షుడు నడ్డా, పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీఎల్ సంతోషతో ఆమె భేటీ అయ్యారు. సీతారామన్‌కు పగ్గాలు అప్పగించడం దక్షిణాదిలో పార్టీ బలోపేతానికి ఉపయోగపడుతుందని భావిస్తున్నారు. 1993లో బీజేపీలో చేరిన వనతీ శ్రీనివాసన్ పార్టీలో కీలక పాత్ర పోషిస్తున్నారు. గతంలో తమిళనాడు బీజేపీ రాష్ట్ర శాఖ కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా, ఉపాధ్యక్షురాలిగా పనిచేశారు. 2020లో బీజేపీ మహిళా మోర్చా జాతీయ అధ్యక్షురాలిగా ఎంపికయ్యారు. 2022లో పార్టీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సభ్యురాలిగా నియమితులయ్యారు.

### తాలిబన్ సర్కారును
## గుర్తించిన రష్యా



**మాస్కో, జూలై 4:** అఫ్ఘానిస్థాన్‌లో అధికారం చేపట్టిన నాలుగేళ్ల తర్వాత తాలిబన్ సర్కారుకు గొప్ప విజయం దక్కింది. తాలిబన్ ప్రభుత్వాన్ని అధికారికంగా గుర్తిస్తున్నట్లు రష్యా తాజాగా ప్రకటించింది. ఇప్పటివరకు తాలిబన్ సర్కారును అధికారికంగాఏ దేశం గుర్తించకపోవడంతో అంతర్జాతీయ రాజకీయాల్లో సంచలనంగా మారింది. తాలిబన్లు నియమించిన అఫ్ఘాన్ రాయబారి గుల్ హసన్ హసన్‌ను అనుమతిస్తూ అర్హత పత్రాలు అందజేసినట్లు రష్యా విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేసింది. 'ఇస్లామిక్ ఎమిరేట్స్ అఫ్ఘాన్ సర్కారుకు అధికారిక గుర్తింపు లభించడంతో ఇరు దేశాల మధ్య వివిధ రంగాల్లో నిర్మాణాత్మక ద్వైపాక్షిక సహకారం పెరుగుతుందని విశ్వసిస్తున్నాం' అని పేర్కొంది.

# గనుల లీజ్ మరింత సులభతరం

- సుస్థిర మైనింగ్ విధానాలపై ప్రత్యేక దృష్టి
- పర్యావరణ పరిరక్షణే తొలి ప్రాధాన్యం
- మైనింగ్ సదస్సులో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి



**హైదరాబాద్, జూలై 4 :** గనుల లీజ్, రెన్యూవల్స్‌ను మరింత సులభతరం చేస్తామని, ఇందుకోసం సింగిల్ విండో విధానం అమల్లోకి తెచ్చామని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి చెప్పారు. సుస్థిర మైనింగ్ విధానాల అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హోటల్‌లో మైనింగ్ కాంగ్రెస్ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన అంతర్జాతీయ స్థాయి మైనింగ్ సదస్సులో ఆయన మాట్లాడారు. మైనింగ్ సంస్థలు ప్రజలను, ప్రకృతిని దృష్టిలో ఉంచుకుని బాధ్యతాయుతంగా మైనింగ్ కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. ఇందుకోసం నిబంధనలను మరింత సరళీకృతం చేయడంతో పాటు సాంకేతికతకు పెద్దపీట వేస్తామన్నారు. పర్యావరణ పరిరక్షణకే ప్రభుత్వ ప్రాధాన్యత ఉంటుందన్నారు. మైనింగ్ తరువాత కూడా క్వారీలను వదిలేయకుండా పూర్వపుస్థితి ఏర్పడేలాప్రణాళికలు అమలు చేస్తామన్నారు. దేశ అవసరాలకు అనుగుణంగా తగినంత బొగ్గు, అల్యూమినియం, రాగి తదితర ఖనిజాలను ఉత్పత్తి చేసి, ఈ రంగంలో దేశాన్ని స్వయం సమృద్ధి దిశగా నడపాల్సిన బాధ్యత పరిశ్రమలపై ఉందని చెప్పారు. కాగా, పర్యావరణానికి నష్టం కలగకుండా, సమీప ప్రజలకు ప్రయోజనకరంగా ఉండేలా సింగరేణి బొగ్గు తవ్వకాలను జరుపుతోందని సంస్థ సీఎండీ బలరాం పేర్కొన్నారు. పర్యావరణానికి హానికలగకుండా నూతన సాంకేతికతతో మైనింగ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే 245.5 మెగావాట్ల సామర్థ్యం గల సోలార్ విద్యుత్‌ప్లాంట్లను ఏర్పాటు చేశామని, ఓపెన్ కాస్ట్ గనుల ఓవర్‌బర్డెన్ డంప్‌లపైనా సోలార్‌ప్లాంట్లను ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు.

**కీలక అంశాలపై చర్చ**

దేశంలోని మైనింగ్ సంస్థలు, అంతర్జాతీయ మైనింగ్ సంస్థల నుంచి 300 మంది ప్రతినిధులు హాజరైన ఈ సదస్సులో పలు కీలక అంశాలపై చర్చలు జరిపారు. బొగ్గుగనులు, లైమ్‌స్టోన్, ఐరన్‌ఓర్ వంటి ఖనిజాల అన్వేషణ పూర్తయ్యాక శాస్త్రీయ పద్ధతిలో మైన్‌క్లోజర్ జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరంపై చర్చించారు. మైనింగ్ పూర్తయిన భూముల్లో ఫిషరీస్ అభివృద్ధి చేయాలని సూచించారు. పర్యావరణహిత మైనింగ్ విధానాలపై రూపొందించిన మిషన్ గ్రీన్ బుక్, రిక్లెయిమ్ అనే పుస్తకాలను కిషన్‌రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం సింగిల్ విండో విధానానికి సంబంధించిన పోర్టల్‌ను, 24వ నైవేలి బుక్ ఫెయిర్‌ను ప్రారంభించారు.

### కాంగ్రెస్ వైఫల్యాలపై
# ప్రెస్‌మీట్ పెడతా
### రైతు సమస్యలు, బనకచర్లపై వివరిస్తా

**ఒకట్రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి బయటకొస్తా.. పార్టీ నాయకులతో కేసీఆర్**

**ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వెల్లడించిన యశోద ఆస్పత్రి వర్గాలు**

**హైదరాబాద్, జూలై 4 :** ఒకటి, రెండు రోజుల్లో ఆస్పత్రి నుంచి డిశ్చార్జ్ అవుతానని, రాష్ట్రంలో నెలకొన్న సమస్యలు, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై ప్రెస్‌మీట్ పెడతానని బీఆర్ఎస్ నేతలతో ఆ పార్టీ అధినేత కేసీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగం సమస్యలు, ఏపీలో బనకచర్ల ప్రాజెక్టు నిర్మాణం జరిగితే రాష్ట్రానికి కలిగే నష్టం సహా అనేక అంశాలను మీడియా ముఖంగా ప్రజలకు వివరిస్తానని చెప్పినట్లు తెలిసింది. సాధారణ వైద్య పరీక్షల నిమిత్తం యశోద ఆస్పత్రిలో చేరిన కేసీఆర్‌ను పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు హరీశ్‌రావు, వేముల ప్రశాంత్‌రెడ్డి, జగదీశ్‌రెడ్డి, తలసాని శ్రీనివాసయాదవ్, ఇతర ముఖ్యనేతలు పరామర్శించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులు, రైతులకు యూరియా, ఎరువుల లభ్యత, వ్యవసాయం, సాగునీరు వంటి ప్రజా సమస్యలు, తాజా రాజకీయ పరిణామాలు, ఇతర అంశాలపై వారితో కేసీఆర్ సుదీర్ఘంగా చర్చించారు. కాగా, కేసీఆర్ ఆరోగ్య సమాచారం అడుగుతూ ఆయన క్షేమంగా ఉండాలని కోరుకుంటున్న వారందరికీ ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఎక్స్ వేదికగా కేటీఆర్ పేర్కొన్నారు. బ్లడ్ షుగర్, సోడియం స్థాయిల పర్యవేక్షణ కోసం ఒకటి, రెండు రోజులు ఆస్పత్రిలో ఉండాలని వైద్యులు సూచించినట్లు తెలిపారు. మరోవైపు.. కేసీఆర్ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు యశోద ఆస్పత్రి వైద్య వర్గాలు తెలిపాయి.

**కేసీఆర్‌ను పరామర్శించిన కవిత**



యశోద ఆసుపత్రిలో చేరిన కేసీఆర్‌ను ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత పరామర్శించారు. శుక్రవారం తెల్లవారు జామున ఒకసారి, ఆ తర్వాత మరోసారి ఆమె ఆస్పత్రికి వెళ్లి తండ్రి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.

# మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పుట్టినరోజు వేడుకలు

## అన్నదాన కార్యక్రమాలు - రక్తదానం కేక్ కటింగ్‌లు



**తొలి సమయం తొర్రూరు జులై 4**
తొర్రూరు డివిజన్ కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో తొర్రూర్ మండల మరియు పట్టణ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా బర్డే వేడుకలు నిర్వహించడం జరిగింది ముందుగా బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి దయన్నకు బిఆర్ఎస్ శ్రేణులు బర్త్ డే శుభాకాంక్షలు తెలిపినారు. అనంతరం దయన్న అభిమానులు శ్రేయోభిలాషులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మెగా రక్తదాన శిబిరంలో పాల్గొని రక్తదానం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. మధ్యాహ్నం మహా అన్నదాన కార్యక్రమం లో అందరూ పాల్గొని విజయవంతం చేశారు. అనంతరం పండ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహిం చడం జరిగింది ఈ కార్యక్రమంలో తొర్రూరు మండల పార్టీ అధ్యక్షులు పసుమర్తి సీతారాములు, మాజీ జెడ్పిటిసి జిల్లా ఫ్లోర్ లీడర్ మంగళ శ్రీనివాస్, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,పట్టణ పార్టీ అధ్యక్షులు బిందు శ్రీనివాస్,తొర్రూర్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ శ్రీరామ్ సుధీర్,పట్టణ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ అనుమాండ్ల ప్రదీప్ రెడ్డి, తొర్రూర్ మండల మరియు పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శిలు నలమాస ప్రమోద్ ,కుర్ర శ్రీనివాస్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఎన్నమనేని శ్రీనివాసరావు, కాలు నాయక్, కర్నే నాగరాజు, జై సింగ్, మాజీ కౌన్సిలర్ గుగులోత్ శంకర్ , పేర్ల జంపా, రాయిశెట్టి వెంకన్న ,మయూరి వెంకన్న ,లేగల వెంకటరెడ్డి, పినాకపాణి, కడెం యాకయ్య, మంగళపల్లి ఆశయ,స్వామి నాయక్, భూసాని ఉప్పలయ్య, దొనికెనా కుమారస్వామి, బాలు నాయక్, మెకానిక్ రాజు, గుగులోతు రమేష్, నిమ్మల శేఖర్, ముద్దం వీరారెడ్డి, మహిళా నాయకులు కల్లూరి కళావతి ,సుచరిత ,ముత్యాల సోమేశ్వరి,శీలం లింగన్న గౌడ్, గడిల సాయిలు, కొండ వెంకన్న బుర్రి మురళి, గుంటుక కుమార్, దానం రమేష్, పీఎం కృష్ణ, గుంటుక వెంకటేష్ ,దీకొండ శీను, పెద్ద బోయిన రామ్మూర్తి, మాలిక్, అనుదీప్ ,మారోజు నరేష్,,గోసంగి భాస్కర్, పల్లె యాకన్న గోన శ్రీను ,ఆవుల ఉపేందర్ ,రాగి జగదీశ్వర చారి పుట్ట మురళీకృష్ణ బొమ్మెర వినోద్ గడ్డం సృష్టి, బిఆర్ఎస్ తొర్రూర్ సోషల్ మీడియా అధ్యక్షులు యర్రం రాజు తదితరులు పాల్గొన్నారు

# ఖర్గే బహిరంగ సభకు భారీగా తరలిన గూడెం కాంగ్రెస్ శ్రేణులు

## - సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యం

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 4**
హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జై బాబు - జై భీమ్ - జై సంవిధాన్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఏఐసీసీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి, ఖమ్మం ఎంపీ రామసాహాయం రఘురామ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామ, మండల, బ్లాక్, జిల్లా శాఖల అధ్యక్షుల సమ్మేళనాన్ని జయప్రదం చేసేందుకు భద్రాద్రి జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాస్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ల మురళి, తూము చౌదరి, పెద్ద బాబు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, జెవిఎస్ చౌదరి తదితర ముఖ్య నాయకుల నేతృత్వంలో ప్రత్యేక కార్యాచరణ చేశారు. నేడు నిర్వహించనున్న ఈ సమావేశానికి కొత్తగూడెం నియోజకవర్గం నుండి భారీగా కాంగ్రెస్ శ్రేణులు తరలివెళ్ళారు. నియోజకవర్గ వ్యాప్తంగా వచ్చిన పార్టీ శ్రేణులతో ఓల్డ్ డిపో నుండి రైల్వే స్టేషన్ వరకు భారీ ర్యాలీ నిర్వహించిన నాయకులు అక్కడి నుండి బస్సులతో పాటు పలు వాహనాలలో హైదరాబాద్ తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో రైల్వే, టెలికాం, రవాణా శాఖ సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, బాదర్ల జోషి, బోదాసు కనకరాజు, పెద్దమ్మతల్లి గుడి చైర్మన్ బాలినేని నాగేశ్వరావు, మైనారిటీ జిల్లా కార్యదర్శి గౌస్ పాషా, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్లు బాలిశెట్టి సుందర్ రాజు, తలుగు అనిల్, బాలపసి, ఓబీసీ జయప్రకాశ్, నాయకులు భాగం మోహన్ రావు, పైడా రాజేంద్ర ప్రసాద్, మడుపల్లి శ్రీనివాస్, చుంచుపల్లి మండలం మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, మాజీ ఎంపీటీసీ రుక్మిణి, కట్టా నర్సింహారావు, బాలపాసి,, హరి, లక్ష్మణ్ లక్ష్మణ్, గొల్ల శ్రీను, రహమాన్, లక్ష్మీదేవిపల్లి నాయకులు పూనెం శ్రీనివాస్, శేఖర్, కొంపెల్లి వీరయ్య దయ్యాల సమయ్య, రూప్లా, తదితరులు పాల్గొన్నారు.



# జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి

## - సిఐటియు ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ



**తొలి సమయం కొత్తగూడెం జిల్లా భద్రాచలం జూలై 4,**
జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరి గింది. భద్రాచలం పట్టణంలో అంబేద్కర్ సెం టర్లో అమరవీరుల స్థూపాల వద్ద జరిగిన ప్రారంభ కార్యక్రమంలో సిఐటియు భద్రాచల పట్టణ కన్వీనర్ బండారు శరత్ బాబు మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కార్డులను రద్దు చేయాలని, ప్రైవేటీకరణ విధానాలను నిరసిస్తూ ఈనెల తొమ్మిదవ తేదీ దేశవ్యాప్త సమ్మె నిర్వహించాలని కార్మిక ఉద్యోగ సంఘాలు నిర్ణయించాయని అన్నారు. ఈ సమ్మెలో దేశవ్యాప్తంగా ఉన్న కార్మికులు ఉద్యోగులు పాల్గొంటున్నారు. ఉద్యోగులు కార్మికులు పోరాడి సాధించుకున్న ఎనిమిది గంటల పని విధానాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నాలు చేస్తోందని, ఇప్పటికే ఆంధ్రప్రదేశ్లో ఉన్న కూటమి ప్రభుత్వం పది గంటల పని విధానాన్ని తీసుకువచ్చిందని, బిజెపి దాని మిత్రపక్ష పార్టీలు పరిపాలిస్తున్న రాష్ట్రాలలో వీటి అమలు కోసం ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు .ఈ సమ్మెలో వ్యవసాయ కార్మికులు రైతులు దేశంలో ఉన్న సమస్త రంగాల ప్రజలు పాల్గొంటున్నారని అన్నారు. కాబట్టి ఈ సమ్మెను జయప్రదం చేయాలని ఇప్పటికే విస్తృతమైన ప్రచారం జరుగుతోందని, జూలై 9 వ తేదీన పెద్ద ర్యాలీ జరుగు తుందని,ఆ ర్యాలీలో కార్మికులు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు ఉపాధ్యక్షులు, ఎం బి నర్సారెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గడ్డం స్వామి మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ఉద్యోగ వ్యతిరేక విధానాలను వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. పోరాటాలు ఆందోళన ద్వారానే ఇటువంటి కార్మిక ఉద్యోగ వ్యతిరేక నిర్ణయాలను తిప్పి కొట్టి కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరిక చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు, పట్టణ అనుబంధ సంఘాల రంగాల నాయకులు వై వి రామారావు, కొలగాని రమేష్, నకిరికంటి నాగరాజు, ఎస్ అజయ్ కుమార్, అప్పారి రాము, ఏ నరసింహాచారి, గుమ్మడి నాగరాజు, ఎస్ భూపేందర్, డి సతీష్, ఎస్ జాకీర్ హుస్సేన్, టీ ముత్తయ్య, జి రామరాజు, మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు

# కొత్తగూడెం మండల స్థాయి విత్తనాల సేకరణలో

# రామవరం హై స్కూల్ కూలీ లైన్ హై స్కూల్

**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జూలై 4**
కొత్తగూడెం,విద్యార్థుల్లో పర్యావరణం-పచ్చదనం, చెట్ల ప్రాముఖ్యత పట్ల అవగాహన పెంచే క్రమంలో భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వినూత్నంగా విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ మేరకు కొత్తగూడెం మండలంలో రామవరం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం, కూలీలైన్ స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలీలైన్ ప్రథమ స్థానంలో నిలిచాయి. ఆపై మండల స్థాయిలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల రామవరం ప్రథమ స్థానంలో, కూలీలైన పాఠశాల ద్వితీయ స్థానంలో ఉన్నాయి. కాంప్లెక్స్ స్థాయి విజేతలకు ?1000 మండల స్థాయి విజేతలకు ?5000 ప్రోత్సాహకంగా కలెక్టర్ ప్రకటించారు. జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించే వారికి 50 వేలు ప్రోత్సహంగా కలెక్టర్ ఇవ్వనున్నారు. చెట్ల పెంపకం- వాటి ప్రాముఖ్యత గూర్చి ఈ వినూత్న కార్యక్రమాన్ని విద్యార్థుల్లో అవగాహన కలిగించేలా జిల్లా కలెక్టర్ వినూత్న%శీ%గా శ్రీకారం చుట్టారు. 80 రకాలు సుమారుగా 70 %ఖస్త్ర% లా విత్తనాలను విద్యార్థులు సేకరించారు. కొత్తగూడెం మండల స్థాయి ఎంపికలో నిర్ణేతలుగా ఆనందఖని ఉన్నత పాఠశాల సీనియర్ సిబ్బంది, కూలీ లైన్ స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం లాలు, కొత్తగూడెం ఎంఈఓ డాక్టర్ ప్రభుదయాల్, సిఆర్పిలు మరియు ఎమ్ఆర్పిలు పాల్గొన్నారు.




# జై బాపు జై భీమ్ జై సంవిధాన్ కార్యక్రమం

## ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే మీటింగు బయలుదేరిన పెద్దవంగర వాసులు



**తొలి సమయం పెద్దవంగర జూన్ 4**
పెద్దవంగర మండలం నుండి %వాదీ% స్టేడియం హైదరాబాదులో లో జరిగే గ్రామశాఖ అధ్యక్షులు నుంచి రాష్ట్ర స్థాయి వరకు కాంగ్రెస్ శ్రేణులతో బహిరంగ సభకు ముఖ్య అతిధిగా విచ్చేయుచున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే పాల్గొంటున్న సందర్భంగా... ఈరోజు పెద్దవంగర మండలం నుండి బయలుదేరిన మండల పార్టీ అధ్యక్షులు,గ్రామశాఖ అధ్యక్షులు, మహిళా అధ్యక్షురాలు యువజన కాంగ్రెస్ నాయకులు, సోషల్ మీడియా అధ్యక్షులు, కార్యకర్తలు అభిమానులు.

## TLUD పద్ధతిలో నాణ్యమైన

# బయోచార్ తయారీ

## కలెక్టర్ జితేష్ వి పాటిల్



**తొలి సమయం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండలం జులై 4**
జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రత్యేకంగా ప్రయోగాత్మకంగా ఏర్పాటు చేసిన బయోచార్ యూనిట్ ద్వారా సుజాతనగర్ మండలంలోని మేకలగడ్డ గ్రామంలో బయోచార్ తయారీ ప్రక్రియను పరిశీలించారు. ఈ ప్రయత్నంలో 30 కిలోల వేస్ట్ కట్టెముక్కలను చిన్న చిన్న ముక్కలుగా చేసి మండించడం ద్వారా 10 కిలోల నాణ్యమైన బయోచార్ తయారు చేయగలిగారు.కలెక్టర్ మాట్లాడుతూ, ఇలా తయారైన బయోచార్ ను ఆవుపంచకం (ఆవుపేడ మొదలైనవి)తో కలిపి కొన్ని రోజులు నిల్వ ఉంచి ఆరబెట్టి, పొడిగా చేసి పంటలకు ఎరువుగా ఉపయోగించాలని సూచించారు. డివిజన్లోని రైతువేదికల ద్వారా బయోచార్ తయారీ విధానం గురించి రైతులకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.గ్రామాల్లో విరివిగా లభించే సర్కారు తుమ్మ చెట్టు కొమ్మలు, రహదారులు మరియు కరెంట్ తీగలకు అడ్డంగా ఉన్న కొమ్మలను ఉపయోగించి తక్కువ ఆక్సిజన్‌లో %ఀూఖ఑ (ౡశీజూ-ాఱ ఖజూుతీఖుట్%) పద్ధతిలో బయోచార్ తయారు చేయాలని సూచించారు. అలాగే, స్వయం సహాయక సంఘాలు బయోచార్ తయారు చేసి, విక్రయించడం ద్వారా లాభం పొందాలని తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బయోచార్ తయారీ సమయంలో ఉత్పన్నమయ్యే వేడిని ఎలా ఉపయోగించుకోవచ్చో, బయోచారు తయారీ విధానాన్ని మరింత తక్కువ ఖర్చుతో, సులభతరంగా రైతులు ఉపయోగించుకునేలా రూపొందించడానికి వివిధ పద్ధతులను పరిశీలిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో పిడిఆర్డిఏ పిడి, సుజాతనగర్ తహసీల్దార్ వనం కృష్ణ ప్రసాద్, ఎంపీడీవో భారతి, ఈసి రాజు, ఏ డి ఏ, శోభన్ బాబు, ఏవో జీ నర్మదా, తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట జిల్లా పోలీస్ లకు 16 పథకాలు




**తొలి సమయం మహబూబాబాద్ జులై 4:**
భద్రాద్రి జోనల్ పరిధిలో జరిగిన పోలీస్ డ్యూటీమీట్ లో మహబూబాబాబ్ జిల్లాకు 4 బంగారు, 9 రజత, 3 కాంస్య పతకాలు లభించాయి... మొత్తం 16 పతకాలను మహబూబాబాద్ జిల్లా పోలీస్ లుసాధించారు.బాంబు స్క్వాడ్ విభాగంలో పిసి రామయ్యకు ( గోల్డ్ 01, సిల్వర్01), అశోక్ పిసి(గోల్డ్ 01, సిల్వర్ 01), పిసి వి మహేష్ ( గోల్డ్ 01, సిల్వర్ 01), పిసి ఏ మహేష్ (సిల్వర్ 01), పిసి రాములు (గోల్డ్ 01), వీడియో గ్రాఫర్ విభాగంలో పిసి కుషాల్ కుమార్(సిల్వర్ 01), అబ్జర్వేషన్ విభాగంలో పిసి మధు (సిల్వర్ 01), ఫింగర్ ప్రింట్ విభాగంలో ఎస్ఐ ప్రవీణ్ (కాంస్య 01), పోలీస్ పోర్ట్రైట్ విభాగంలో పిసి మధు(సిల్వర్ 01), కంప్యూటర్ అవేర్నెస్ విభాగంలో పిసి సుమన్(సిల్వర్ 01)లిఅబ్దుల్ కధీర్ (గోల్డ్, బ్రంజ్) మొత్తం 16 మెడల్స్ సాధించారు. మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రంనాథ్ కేకన్ ఐపీయెస్ గా ఆదేశానుసరం మహబూబాబాద్ జిల్లా నుండి నోడల్ ఆఫీసిర్ గా డిఎస్పీ శ్రీనివాస్ మరియు వారికీ కోచ్ గా బీడీ టీం పీసీ అంజయ్య టీం సభ్యులకు ప్రోత్సాహన్ని అందించారుఈ పతకాలను వరంగల్ పోలీస్ కమీషనరేట్ లోని రాణీ రుద్రమదేవి హాల్ నందు వరంగల్ సిపి సన్ ప్రీత్ సింగ్ గారు అందజేశారు..

# మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శం

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్



**తొలి సమయం మహబూబాబాద్, జూలై -04** మహనీయుల జీవితం మనందరికీ ఆదర్శమని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారుశుక్రవారం జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టోప్పోతో కలిసి సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశం మందిరంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య వర్ధంతి , కొణిజెటి రోశయ్య జయంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దొడ్డి కొమురయ్య, కొణిజెటి రోశయ్య చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా అద్వైత్ కుమార్ సింగ్ మాట్లాడుతూ, దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో నేల రాలిన తొలి అమరుడని, నిరంకుశ పాలన నుంచి స్వేచ్ఛ వాయువులు పీల్చేందుకు ఆత్మ గౌరవ పతాకాన్ని ఎగుర వేసేందుకు ప్రాణాలు పణంగా పెట్టిన గొప్ప యోధుడు కొమురయ్య అని , ఆయన చూపిన పోరాట స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని తెలిపారు. కొణిజేటి రోశయ్య ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఆర్థిక శాఖ మంత్రిగా 16 సార్లు బడ్జెట్ ప్రవేశ పెట్టారని, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మర్రి చెన్నారెడ్డి కోట్ల విజయభాస్కర్ రెడ్డి నేదురుమల్లి జనార్దన్ రెడ్డి వైయస్సార్ హయాంలో ఆర్థిక శాఖ మంత్రిగా పనిచేశారని, ఆర్థిక శాఖ తోపాటు రోడ్లు భవనాలు రవాణా శాఖ మంత్రిగా హౌసింగ్ శాఖ మంత్రిగా విద్యుత్ శాఖ మంత్రిగా హెూమ్ మినిస్టర్ వైద్య ఆరోగ్యం, విద్యాశాఖ మంత్రిగా కూడా కొంతకాలం తన సేవలు అందించారని, వైయస్సార్ హఠాన్మరణం తర్వాత ముఖ్యమంత్రి గా కొంత కాలం సేవలు అందించారని , అనంతరం తమిళనాడు గవర్నర్ గా పని చేసారని తెలిపారు.మహనీయులను ఒక కులానికో, ఒక వర్గానికో పరిమితం చేయకుండా ఆయన ఆశయాలను నేటితరం ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ వెల్ఫేర్అధికారిఎం.నరసింహస్వామి, డిసిఓ వెంకటేశ్వర్లు, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన రాజు, ఉద్యానవన అధికారి మరియన్న, డివిహెచ్ఓ డాక్టర్ కిరణ్ కుమార్, డిడి గ్రౌండ్ వాటర్ సురేష్, మైనార్టీ సంక్షేమ అధికారి శ్రీనివాస్, కలెక్టరేట్ పరిపాలన అధికారి పవన్ కుమార్, పర్యవేక్షకులు మదన్ గోపాల్, వినోద్, ఐడిఓసి లోని అన్ని విభాగాల సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# టిబి నివారణకు విస్తృత ప్రచారం కల్పించి నివారణ చర్యలు తీసుకోవాలి

**- వైద్య ఆరోగ్య, స్త్రీ శిశు సంక్షేమ, విద్య, సంబంధిత విభాగాలు**

**- సమన్వయంతో పనిచేసే క్షయ వ్యాధి నివారణకు పకడ్బందీ చర్యలు తీసుకోవాలి**

**- అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పో**



**తొలి సమయం, మహబూబాబాద్ జులై 4:** శుక్రవారం సాయంత్రం కలెక్టరేట్ మొదటి అంతస్తులోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుండి జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దారులు, ఎంపీడీవోలు, వైద్యాధికారులతో జిల్లాలో క్షయ వ్యాధి, (టిబి) నివారణకు జిల్లాలో తీసుకుంటున్నటువంటి కార్యక్రమాలపై టిబి ముక్త్ భారత్ అభియాన్, కార్యక్రమంపై అధికారులతో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) లెనిన్ వత్సల్ టోప్పోలి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని 2030 వరకు నివారించాలనే ఉద్దేశంతో దేశ వ్యాప్తంగా ఇంటెన్సిఫైడ్ టీవీ ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుంది. కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్నటువంటి మొత్తం వనరబుల్ పాపులేషన్ 1,66,205 మందిని స్క్రీనింగ్ చేసి పది రకాల టీవీ లక్షణాలు అయినటువంటి దగ్గు, జ్వరము, చాతిలో నొప్పి, తెమడలో రక్తం పడటం, నీరసం, రాత్రిపూట చెమటలు, బరువు తగ్గడం, గతంలో ఏదైనా ఆరోగ్య సమస్యలు, శారీరక ఆరోగ్యంలో ఆకస్మిక మార్పు, ఏదైనా శరీర భాగాల్లో వాపు రావడం వంటి లక్షణాలున్న వారికి ఎక్స్రే, తెమడ పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ జరిగితే చికిత్స అందించడం జరుగుతుంది. ఇందులో భాగంగా జిల్లాలోని వివిధ శాఖలు పంచాయతీ, విద్య, గ్రామీణ అభివృద్ధి, ఐసిడిఎస్, మున్సిపాలిటీ, మెప్మా శాఖల సమన్వ యంతో ముందుకెళ్లడం జరుగుతుంది. జిల్లాలో ఉన్నటువంటి 171 ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ల ద్వారా రెండు టీములుగా విభజించి తెమడ పరీక్షలను తీవ్రతరం చేయడం జరుగుతుంది. లక్షణాలు ఉన్నటువంటి వారిని 102 వెహికల్ సహకారంతో క్యాంపు నుంచి ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ మహబూబాబాద్, గార్లకు తరలించి ఎక్స్రే పరీక్షల నిర్వహిస్తున్నాం. వ్యాధిగ్రస్తులకు నిక్షయ్ పోషణ యోజన కార్యక్రమం ద్వారా చికిత్స తీసుకున్నన్ని రోజులు ప్రతి నెలకు 1000 రూపాయలు డైరెక్ట్ బెనిఫిషరీ ట్రాన్స్ఫర్ ద్వారా వారి బ్యాంకు ఖాతాకు జమ చేయడం జరుగుతుంది. ఇట్టి డబ్బులు తో వారు పోషకాహార పదార్థాలను తీసుకోవాలన్నారు,చికిత్స తీసుకుంటున్నటువంటి క్షయ వ్యాధిగ్రస్తులకు దాతల సహకారంతో ఆరు నెలలకు గాను ఫుట్ బాస్కెట్స్ అందించడం జరుగుతుంది. జిల్లాలో ఎవరైనా దాతలు ఉంటే జిల్లా క్షయ విభాగాన్ని సంప్రదించి నిక్షేమిత్రగా పేరు నమోదు చేసుకుని క్షయ వ్యాధి గ్రస్తులకు ఫుట్ బాస్కెట్స్ సిద్ధం చేసుకో వాలని, జిల్లాలోని వృద్ధాశ్ర మాలు తదితర ప్రదేశాలలో వైద్య పరీక్షలు నిర్వహించాలని, టామ్ టామ్, సామాజిక మాధ్యమాలు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు ,ఇండియన్ మెడికల్ అసోసియేషన్, ఇతర స్వచ్ఛంద సంస్థల సహకారం ద్వారా జిల్లా యంత్రాంగం కలిసి పనిచేసే టిబి రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని ఆయన కోరారు,ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవి రాథోడ్, సూపర్డెంట్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ వెంకట్ రాములు, డాక్టర్ ప్రమీల రావు, డాక్టర్ సుధీర్, జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి, (ఇంచార్జ్) వెల్ఫర్ అధికారిని శిరీష, జిల్లాలోని ప్రోగ్రాం అధికారులు,జిల్లాలోనీ ఎంపిడిఓలు, తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు

# దొడ్డి కొమరయ్యకు ఘన నివాళులు

**- తొలి అమరవీరుడు దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో తెలంగాణ సాధించుకున్నాం**

**- దొడ్డి కొమరయ్య వర్ధంతి అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**

**- మల్లి బాబు యాదవ్ చిత్తారు సింహాద్రి యాదవ్.**



**తొలిసమయం, ఇల్లందు. జులై, 04.** తెలంగాణ రాష్ట్ర సాధన కోసం, భూస్వామ్య జమీందారు, పెత్తందారు వర్గాల నుండి నాటి నైజాం రజాకారుల అరాచక పాలన నుండి బడుగు బలహీన వర్గాల వారికి వెట్టి చాకిరి నిర్మూలన విముక్తి కోసం తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరజీవి దొడ్డి కొమరయ్య అని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు, డిసిసిబి డైరెక్టర్ మాజీ జడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ పేర్కొన్నారు.కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలో, మరియు ఖమ్మంజిల్లా అఖిల భారత యాదవ మహాసభ కార్యాలయం లోజరిగిన దొడ్డి కొమరయ్య 80 వ వర్ధంతి కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ నాయకులు పాల్గొని చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ ఈనాటి తెలంగాణను ఎందరో మహానుభావులు తమ మానప్రాణాలని త్యాగం చేయడం వల్లనే మనకు వచ్చిందని, దానిలో ప్రధానంగా కురుమ యాదవుల ముద్దుబిడ్డ దొడ్డి కొమరయ్య చూపిన పోరాట స్ఫూర్తి వలన తొలి మలిదశ ఉద్యమాలు జరిగాయని తెలిపారు. నాటి నైజాం రజాకర్ల తొత్తు విసునూరు దేశముఖ్ రామచంద్రారెడ్డి దౌర్జన్యాలకు అరాచకాలకు వ్యతిరేకంగా ఆంధ్ర మహాసభ కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో గుతప్ప సంఘానికి నాయకత్వం వహించిన దొడ్డి కొమరయ్య గూండాల తుపాకీ తూటాలకు ఎదురు వెళ్లి తెలంగాణ తొలి కేకగా అమరవీరుడుగా తెలంగాణ చరిత్రలో శాశ్వతంగా దొడ్డి కొమరయ్య నిలిచిపోయారని,అన్నారు. చిత్తారుసింహాద్రి యాదవ్ మాట్లాడుతు దొడ్డి కొమరయ్య త్యాగానికి గుర్తుగా, వారికి గౌరవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రతి తెలంగాణ తల్లి విగ్రహం దగ్గర దొడ్డి కొమరయ్య విగ్రహాన్ని ప్రతిష్టించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత యాదవ మహాసభ జిల్లా కార్యదర్శి కనకబండి విజయలక్ష్మి, మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు, బండారు ప్రభాకర్ వాకదాని కోటేశ్వరరావు, చింతల పెద్ద వెంకయ్య, భుక్యా నాగేంద్రబాబు, పాటిబండ్ల ప్రసాదు, శీలం పుల్లయ్య, అల్లిక బక్కయ్య అరవ గంగయ్య, మేకల మల్లికార్జునరావు, బి ఎన్ దేవరాజు, మేడిదల మల్లేష్ కొడకాల ప్రవీణ్ యాదవ్, వీరెల్లి శ్రీనివాస్, ఉమా లక్ష్మీ లక్ష్మణ్, మేకల సాయి, భూక్య హరిదాస్, మరియు తదితరులు పాల్గొన్నారు

## దొడ్డి కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించిన ఊడుగుల లింగన్న

**సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 4** దంతాలపల్లి మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్ వద్ద తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో తొలి అమరవీరుడైన కామ్రేడ్ దొడ్డి కొమరయ్య 79వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఊడుగుల లింగన్న నివాళులు అర్పించాడు. ఈ సందర్భంగా లింగన్న మాట్లాడుతూ:?? పటేల్, పట్వారీ, భూస్వామ్య వ్యవస్థలు ప్రజలను ఎలా దోచుకున్నాయో వివరించాడు.?? భూమి దున్నేవాడికే భూమి కావాలి అన్న ఆశయంతో దొడ్డి కొమరయ్య పోరాడారని,?? ఆయన త్యాగం వల్లే ఈ రోజు తెలంగాణలో పేదలకు భూమి వచ్చిందన్నాడు.?? ఆయన ఆశయాల సాధన కోసం ఇప్పటికీ ఉద్యమం కొనసాగాల్సిన అవసరం ఉందన్నాడు.ఈ కార్యక్రమంలో ఎస్.కె. సాజన్, వర్రే వెంకన్న, ఊడుగుల కొమరయ్య, లచ్చయ్య, ముత్తమ్మ, రమేష్, మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మ

## అఖిలపక్ష జేఏసి



తొలిసమయం, ఇల్లందు. జులై,04.

కార్పొరేట్ చేతుల్లో మోడీ కీలుబొమ్మగా తయారయ్యారని అఖిలపక్ష జేఏసీ నాయకులు అన్నారు. జూలై 9న జరిగే దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని కోరుతూ ఇల్లందు పాత బస్టాండ్ సెంటర్ నుండి జెకె కాలనీ, కొత్త బస్టాండ్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త బస్టాండ్ సెంటర్ వద్ద అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్రంలో మతోన్మాద బిజెపి ప్రభుత్వం 44 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లకు కుదించి కార్మిక చట్టాలను కాల రాస్తుందన్నారు. కార్మిక చట్టాలలోని 1926 ట్రేడ్ యూనియన్ యాక్ట్ ను రద్దు చేయడానికి , 1946 స్టాండింగ్ ఆర్డర్ చట్టాన్ని రద్దు చేయాలని వీటి స్థానంలో ఫిక్స్ట్ టర్మ్ ఎంప్లాయిమెంట్ తీసుకురావడం కోసం, నేషనల్ కోల్ మైన్స్ మ్యానిటేషన్ తీసుకురావడం మూలాన కోల్ ఇండియా వ్యాప్తంగా 168 బొగ్గు గనులు ప్రైవేటు పరం చేయడం కోసం బిజెపి ప్రభుత్వం సింగరేణిలో పది బొగ్గు బ్లాకులను ప్రైవేటు వారికి అప్పజెప్పడం జరిగిందన్నారు. ఏదైతే 1957 యం యం డి ఆర్ ఐ యాక్ట్ ను పరిగణలోనికి తీసుకొని బొగ్గు బ్లాకులను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేశారు. కాంటాక్ట్ కార్మికులకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని కొనసాగించాలని అన్నారు. జులై 9న జరిగే సార్వత్రిక సమ్మెకు అన్ని కార్మిక సంఘాలు మద్దతు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు అబ్దుల్ నబీ, ఏఐటీయూసీ బ్రాంచ్ సెక్రటరీ ఎండి నజీర్ అహ్మద్, ఐఎఫ్ టి యు జిల్లా అధ్యక్షులు సారంగపాణి, టి యు సి ఐ రాష్ట్ర నాయకులు యాకూబ్ షావలి, ఐ ఎఫ్ టి యు రాష్ట్ర నాయకులు రామ్ సింగ్, ఏఐటియుసి ఉపాధ్యక్షులు దాసరి రాజారాం, బంధం నాగయ్య, సిపిఐ పట్టణ కార్యదర్శి బాస శ్రీనివాస్, మండల కార్యదర్శి ఉడుత ఐలయ్య, సిపిఎం నాయకులు ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, ఐఎఫ్టియు నాయకులు ఎండి రాసుద్దీన్, తోడేటి నాగేశ్వరరావు, కొండపల్లి శ్రీనివాస్, టి యు సి ఐ నాయకులు మల్లెల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నాలుగవ రోజుకు చేరిన నారాయణపురం గ్రామ రైతుల దీక్షలు.

**,కేసముద్రం, జూలై 04:**



కేసముద్రం మండలం లోని నారాయణ పురంగ్రామ రైతులు పట్టాదారు పాసు పుస్తకాలు ఇవ్వాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శుక్రవారం వారం నాటికి నాల్గవ రోజుకు చేరాయి. ఈ సందర్బంగా గ్రామ రైతులు మాట్లాడుతూ తమకు పట్టాలు ఇవ్వాలని ఎన్ని మార్లు వినతి చేసిన రెవిన్యూ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహారిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ దీక్షలో అమరేందర్ రెడ్డి,చుక్కారెడ్డి, వెంకట్ రెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, రాంరెడ్డి, పెద్ద నర్సయ్య, నరసింహారెడ్డి, అశోక్ రెడ్డి, సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య

**-దంతాలపల్లి కాంప్లెక్స్ హెచ్ఎం పల్లా వేణు మాధవరెడ్డి**



**తొలి సమయం దంతాలపల్లి జూలై 4**

విద్యార్థులకు కాంప్లెక్స్ హెచ్ఎం పి వేణుమాధవ్ రెడ్డి చేతుల మీదుగా నోటుబుక్స్ పంపిణీ ఈ రోజు దాట్ల ప్రాథమిక పాఠశాలను దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి సందర్శించి ఉపాధ్యాయుల తరగతి గది బోధనను పరిశీలించి, విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించి ఉపాధ్యాయులకు సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. అటు తర్వాత వందేమాతరం ఫౌండేషన్ సహకారంతో అందించిన పలకలతో ఘనంగా సామూహిక అక్షరాభ్యాసం నిర్వహించడం జరిగింది . ఈ కార్యక్రమంలో నూతనంగా పాఠశాలలో చేరిన చిన్నారులకు వేద మంత్రోచ్చారణల మధ్య అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.మరియు నూతనంగా దాట్ల ప్రాథమిక పాఠశాలలో చేరిన విద్యార్థులకు దాట్ల ఉపాధ్యాయులు చింతల మానస సురేష్ ఆర్థిక సహకారంతో విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి. వేణుమాధవ్ రెడ్డి మరియు దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృష్ణయ్య చేతుల మీదుగా అందించడం జరిగింది. కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన దంతాలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పల్లా వేణుమాధవ్ రెడ్డి మాట్లాడుతూ నూతనంగా ఒకటవ తరగతిలో చేరిన చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం ఘనంగా నిర్వహించడం అభినందనీయమని , నూతనంగా చేరిన విద్యార్థులకు నోటుబుక్స్, స్టేషనరీ వస్తువులు అందించడం అభినందనీయమని, చిన్నారులు విద్యలో రాణించి, మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య అందుతుందని, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం విద్యార్థుల కోసం అనేక సదుపాయాలను కల్పిస్తుందని, గ్రామీణ ప్రాంతంలోని తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాల వైపు మొగ్గుచూపి తమ పిల్లలను సర్కారు పాఠశాలలోనే చేర్పించాలని అన్నారు. మరొక ముఖ్యఅతిథి దాట్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ కె కృష్ణయ్య గారు మాట్లాడుతూ బడి ఈడు పిల్లలందరూ బడిలోనే ఉండాలని, నేటి బాలలే రేపటి పౌరులని, విద్యార్థి దశలో ఉన్న విద్యార్థులంతా ప్రతిరోజు పాఠశాలకు వచ్చి చక్కటి విద్యను అభ్యసించడం వల్ల వారి భవిష్యత్ బాగుంటుందని, మంచి ఆదర్శవంతమైన పౌరులుగా పాఠశాల వారిని తీర్చిదిద్దుతుందని అన్నారు. దాట్ల ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.కె పాషా గారు మాట్లాడుతూ బడిబాట కార్యక్రమంలో భాగంగా దాట్ల గ్రామంలోని ప్రతి ఇంటిని సందర్శించి ప్రభుత్వ పాఠశాలలోనే పిల్లలను చేర్పించాలని అడిగామని, దాని ఫలితంగా ఈసారి దాట్ల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల నమోదు పెరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు చింతల సురేష్, కే రవీందర్, జి అనిత, కే కవిత,, సిహెచ్ రామచంద్రు, జె అపర్ణ, సి ఆర్ పి శ్రీ కవిత, అంగన్వాడి టీచర్ కలమ్మ, స్కావెంజర్ ఉమా, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు

## అంగవైకల్యాన్ని జయించిన బాలిక చదువుపై పట్టుదలతో ప్రతి రోజూ 4 కిలోమీటర్లు నడిచే సబ్జాన్

**తొలి సమయం వరంగల్ జూలై 4**



విద్యే జీవితాన్ని మారుస్తుందని నమ్మిన చిన్నారి సయ్యద్ సబ్జాన్ బి,తన శారీరక ప్రతిబంధకాలను తుడిచి పెట్టి చదువు కోసం నిత్యం పోరాడుతోంది. హనుమకొండ జిల్లా కమలాపూర్ మండలానికి చెందిన కాసింపల్లి గ్రామంలోని ఈ బాలికకు చిన్ననాటి నుంచే రెండు కాళ్లు వంకరగా ఉండడం వల్ల నడవడంలో తీవ్ర ఇబ్బందులు. అయినప్పటికీ, చదువు పట్ల ఉన్న ఆసక్తితో ఒక్కరోజు కూడా స్కూల్ మిస్ కాకుండా నిత్యం 4 కిలోమీటర్లు నడుచుకుంటూ స్కూల్‌కు వెళ్తోంది.సబ్జాన్ బి ప్రస్తుతం కమలాపూర్ మండల కేంద్రంలోని బాలికల జెడ్పీ హైస్కూల్‌లో 6వ తరగతి చదువుతోంది. 1వ తరగతి నుంచి 5వ తరగతి వరకు కమలాపూర్‌లోని ప్రైమరీ స్కూల్‌లో చదువుకుంది. చదువుపై ఉన్న మక్కువ ఆమెను ఎలాంటి దుస్థితులనైనా ఎదుర్కొనగలదని నిరూపిస్తోంది. కాసింపల్లిలోని తన ఇంటి నుంచి రోజూ ఉదయం స్కూల్‌కు వెళ్లేందుకు 2 కిలోమీటర్లు, తిరిగి రావడానికి మరో 2 కిలోమీటర్లు నడవాల్సి వస్తోంది.తల్లిదండ్రులు అంగురా బి, హుస్సేన్ మాట్లాడుతూ, "మా బిడ్డకు చదువు అంటే ఎంతో మక్కువ.శారీరకంగా ఇబ్బందులున్నా, ఒక్కరోజు కూడా స్కూల్ మానదు. ఎలాగైనా చదివి పెద్ద అవాలని కోరుకుంటుంది. అయితే, హాస్టల్ సౌకర్యం ఉంటే ఆమె అవస్థలు తగ్గుతాయి" అని చెప్పారు.సబ్జాన్ కూడా "నాకు హాస్టల్ సీటు ఇస్తే నేను బాగా చదువుకుంటా.తల్లిదండ్రులకు సాయం చేయాలని ఆశ" అని తెలిపింది.ఇలాంటి విద్యార్థుల పట్ల మానవతా దృక్పథంతో అధికారులు ముందుకు వచ్చి హాస్టల్ సీటు ఇవ్వాలని గ్రామస్థులు కోరుతున్నారు.ఈ చిన్నారి పట్టుదల అందరికీ స్ఫూర్తిదాయకం.

# 18 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామ పంచాయతీల పరిపాలన అస్తవ్యస్తం

**- మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గ ఇన్చార్జ్ బానోత్ హరిప్రియ నాయక్**



**తొలిసమయం, ఇల్లందు. జులై,04.**

గ్రామాలలో పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించి ప్రజారోగ్యాన్ని కాపాడాలి.సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇల్లందు కి తరలించకుండా పాలేరుకు ఎలా తరలిస్తారు.నిజాలు మాట్లాడితే బురిడీలు కొట్టించే కాంగ్రెస్ నాయకులకు కోపం ఎందుకుగ్రామాలలో పారిశుద్ధ్య సమస్యతో ప్రజలు రోగాల బారిన పడుతు న్నారని అసలు ప్రజా సంక్షేమాన్ని పట్టించుకునే నాధులే లేరు అని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీ అర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ బానోత్ హరిప్రియ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలోని బయ్యారం మండల పార్టీ అధ్యక్షులు తాతా గణేష్ ఆధ్వర్యంలో బయ్యారం మండల ఎంపీడీఓ కార్యాలయం మరియు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన మహాధర్నా కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మహబూబాబాద్ జిల్లా మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కుమారి అంగోత్ బిందు ముఖ్యఅతిథిగా హాజరై భారత రాష్ట్ర సమితి బయ్యారం మండల గ్రామ పంచాయతీ సర్పంచులు, గ్రామ అధ్యక్షులు, కార్యకర్తలు ,మహిళా నాయకులు, బయ్యారం ప్రధాన రహదారి మీదుగా భారీ ర్యాలీ నిర్వహించి ప్రభుత్వ పనితీరు పట్ల అగ్రహం వ్యక్తం చేస్తూ ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ, తాసిల్దార్ కార్యాలయం ముందు బైఠాం ఖంచి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించి గ్రామపంచాయతీలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరిం ాలని డిమాండ్ చేస్తూ ఎంపీడీవో కార్యా లయ సిబ్బందికి వినతి పత్రాన్ని అందించారు. అనంతరం ఈ యొక్క కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లా డుతూ 18 నెలల కాంగ్రెస్ పరిపాలనలో గ్రామపంచాయతీలను పట్టిం చుకున్న నాధులే కరువయ్యారని, ఆగ్రహం వ్యక్తం చేశారు. నాడు వర్షాకాలం సీజన్ మొదలైంది అంటే పల్లె ప్రగతి ద్వారా నివారణ చర్యలు చేపట్టి ప్రజారో గ్యాన్ని కాపాడే వారమని నేడు కాంగ్రెస్ పార్టీ పరిపాలనలో మురుగునీటి కాలువల పరిస్థితి దుర్భరంగా ఉందని పారిశుద్ధ్యాన్ని శుభ్రం చేసే కార్మికులను కూడా జీతాలు అందించక తొలగించే పరిస్థితిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉందని ఎద్దేవా చేశారు. ప్రజలను రకరకాల దొంగ హామీలతో మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీ ల దేవుడు ఎరుగు కనీసం వారికి రక్షణ నివారణ చర్యలు కూడా చేపట్టే దయనీయమైన స్థితిలో ఉంది అని కాంగ్రెస్ పార్టీకి పరిపాలన చేతన అవుతుందని ప్రశ్నించారు. 32,000 కోట్ల రూపాయల నిధులతో సీతారామ ప్రాజెక్టుని డిజైన్ చేస్తే ఆ యొక్క నీటిని ఇల్లందు నియోజకవర్గానికి అందించకుండా 162 రూపాయల కోట్లు ఖర్చు పెట్టి మరి పాలేరు కి నీటిని తరలించి ఇల్లందు రైతాంగాన్ని ఎండబెడుతుంటే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. అన్న నీటిని తరలించకపోయి ఎక్కడో కొండల్లో గుట్టల్లో ఉన్న పాకాల నీటిని ఇల్లందుకి అందిస్తామని పలకడం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు.. అంతేకాకుండా పైలెట్ ప్రాజెక్టు కింద అని చెప్పి కేవలం నామాలపాడు లో రెండు ఇళ్ళనే తీసుకొని పైలెట్ ప్రాజెక్టు అంటే ప్రకటించడం చూస్తుంటే అసలు పైలెట్ ప్రాజెక్టు అంటే వీరికి తెలుసా అని హాస్యాస్పదించారు. ఒక రివ్యూ మీటింగ్ లు అంటే తెలియదు, పైలెట్ ప్రాజెక్టు అంటే తెలియదు కానీ ఇల్లందు నియోజకవర్గంలోని బయ్యారం మండలంలో ఉన్న బురిడీ కొట్టించే కాంగ్రెస్ పార్టీ నాయకులకు మాత్రం నిజాలు పలికితే కోపం వస్తుంది అని ఎందుకు వస్తుంది కోపమని ప్రశ్నిం చారు. ఆనాడు భారత రాష్ట్ర సమితి అధికారంలో ఉన్నప్పుడు శంకుస్థాపన చేసిన శిలాఫలకాలికే మరల మార్చి మార్చి శంకుస్థాపన చేయడం నిజం కాదా అని హెచ్చరిస్తూ ప్రశ్నించారు. ఆరోజు ఆ శిలాఫలక శంకుస్థాపన నాడు బిఆర్ఎస్ పార్టీలో మీరు లేరా అని ప్రశ్నించారు. ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను బురిడీ కొట్టించి ఒక్కటంటే ఒక్క హామీని కూడా పూర్తిగా నెరవేర్చింది లేదు అని అన్నారు. ఉచిత బస్సు దేవుడెరుగు ఉన్న బస్సులు కూడా తొలగించే పరిస్థితి కాంగ్రెస్ పార్టీలో ఉందని ఎద్దేవా చేశారు. రైతులకు యూరియా అందించడంలో కూడా ఆంక్షలు విధిస్తూ నాలుగు బస్తాల కంటే ఎక్కువ యూరియాను రైతులకు అందిస్తే జైలు శిక్షతోపాటు సస్పెండ్ చేస్తామని బెదిరించడం చూస్తుంటే కాంగ్రెస్ పార్టీ పరిపాలన ఏవిధంగా ఉంది అనేది అర్థమవుతుందని ప్రజలంతా ఇవన్నీ గమనించి రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కర్రు కాల్చి బాధ పెట్టి కాంగ్రెస్ పార్టీ కొమ్ములు విరిచి పరిపాలన చేయించుకోవాలి అని అన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు మొండి వైఖరి వీరి గ్రామాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కార దిశగా కృషిచేసి ప్రజారోగ్యం పై దృష్టి పెట్టి, ఇచ్చిన 6 గ్యారంటీ లను 420 హామీలను నెరవేర్చే దాక వదిలే ప్రసక్తే లేదని హెచ్చరించారు గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రజల అవకాశం ఉందని ఇప్పటికైనా ప్రజారోగ్యంపై దృష్టి సాధించాలని లేకపోతే భవిష్యత్తులో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉదృతం చేసి తీరుతామని హెచ్చరించారు

# ఘనంగా కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు

**తొలిసమయం, ఇల్లందు.జులై, 04.**

ఇల్లందు ఆర్యవైశ్య మహాసభ ఆధ్వర్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, మాజీ గవర్నర్ కీ.శే. కొణిజేటి రోశయ్య 92వ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం పట్టణంలోని స్థానిక 18వ వార్డు పరిధిలో గల శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో ప్రారంభమైంది.ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం స్థానిక ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మహాసభ సభ్యులు, ప్రముఖ వ్యాపారవేత్త దోకుపర్తి అంజయ్య ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. అనంతరంమహాసభ పట్టణ, మండల అధ్యక్షులు ప్రొద్దుటూరి నాగేశ్వరరావు, అర్వపల్లి రాధాకృష్ణ మాట్లాడుతూ రోశయ్య ముఖ్య మంత్రిగా ఉన్న సమయంలో అనేక ప్రజా సేవా కార్యక్ర మాలను అమలు చేసి రాష్ట్ర అభివృద్ధికి విశేషంగా తోడ్పడ్డారు అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య మహాసభ జిల్లా ప్రధాన కార్య దర్శి యెలుగూరి నాగేష్ కుమార్, మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లెర్ల చంద్రశేఖర్,



నరేంద్రుల అను, సైఫా రాజశేఖర్, పుల్లూరు సతీష్ కుమార్, యె లుగూరి మధుబాబు, బోనగిరి రవికిరణ్, నాగరాజు, జొన్నల ఉపేందర్ నాథ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉగ్గంపల్లి శివారు ఆకేరు వాగులో ఇసుకను రప్ప రప్ప అని ఆడిస్తున్న ఇసికాసురులు

**దంతాలపల్లి తొలి సమయం జులై 04**

ఇదే అదునుగా ట్రాక్టర్ కి 300 చొప్పున వసూలు చేస్తున్న కొంతమంది దళారులు.టోకెన్ తీసుకుని, పర్మిషన్ తీసుకునీ నడిపిస్తున్నామని చెబుతున్న ట్రాక్టర్ యజమాన్యాలు.చిన్నగూడూరు మండల పరిధిలో టోకెన్ తీసుకుంటే, మరి చిన్న గూడూరు మండలం దాటి వివిధ మండలాలకు ఎందుకు చేరుకుంటుందో టోకెన్ ఇస్తున్న అధికారులు చెప్పాలి మరి.రోజుకి రెండు లేదా మూడు ట్రాక్టర్లు తోలుకోవాలని నిబంధనలు ఉన్న, దానిని లెక్కచేయకుండా, రోజుకి 10 ఇసుక ట్రిప్పులు, రాత్రనకా పగలనకా తేడా లేకుండా.... తోలుకుంటున్న ఇసుక ట్రాక్టర్ యజమాన్యం.రెవిన్యూ, పోలీస్ అధికారుల కళ్ళుగప్పి, మండలం దాటిస్తున్న ఇసుక మాఫియా.గత నెల రోజులుగా విచ్చల విడిగా, పర్మిషన్ లేకుండా నడిపిస్తున్న పట్టిం చుకోని అధికారులు.ఆకెరులో నీళ్లు లేక అల్లాడి పోతున్న రైతులుచూసి చూడనట్టు వివరిస్తున్న డోర్నకల్ ఎమ్మెల్యే. పట్టించుకోకపోవడానికి కారణాలు ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఉందని కొంతమంది ప్రజల వాదన.పర్మిషన్ ఇస్తే రోజుకి రెండు లేదా మూడు ట్రిప్పు తోలుకోవాల్సి ఉండగా, రోజుకి 10 అది ట్రిప్పుల ఇసుకను తోడిస్తున్న ఇసుక సురులు.మరి దీనిని అడ్డుకోవాల్సిన అధికారులు, నియంత్రించాల్సిన అవసరం ఉందని ఆదేశించాల్సిన ఎమ్మెల్యే పట్టనట్టు వ్యవహరించడం కారణం ఏమిటో మరి.ముందు ఆకేరు వాగు కట్ట తెగిపోతే పట్టించుకోని ఎమ్మెల్యే,కట్ట నిర్మాణం పై ఎన్ని సార్లు అడిగినా దాటవేసే ధోరణి అవలంబిస్తున్న ఎమ్మెల్యే.ఆగస్టులో రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కట్ట విషయంలో పునర్ని ర్మానంపై డోర్నకల్ ఎమ్మెల్యేలను నిలదీయ నున్న ప్రజలు.మరి ఇసుకను రప్ప రప్ప ఆడిస్తున్న ఇసుకసురులపై, ఇసుక ట్రాక్టర్ యజమాన్యాలపై చిన్న గూడూరు మండల అధికారుల ప్రేమ ఏంటో తెలియడం లేదు.రాత్రి కూడా నడుస్తున్న, పట్టించుకోని అధికారులు. రాత్రి కూడా అధికారులు పరిమిషన్ ఇచ్చినట్టు ఉంది. ఇలాంటి నిబంధనలు ఎక్కడ లేదు మరి. డోర్నకల్ నియోజకవర్గంలో తప్ప.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి కే.రోశయ్య జయంతి వేడుకలు

**తొలి సమయం వరంగల్ జూలై 04**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తమిళనాడు మాజీ గవర్నర్ గా వ్యవహరించిన కొణిజేటి రోశయ్య జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో అధికారికంగా జయంతి వేడుకలను జరిపారు. రోశయ్య చిత్రపటానికి కలెక్టర్ డాక్టర్ సత్య శారద పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అదనపు కలెక్టర్ సంధ్యారాణి, డి ఆర్ ఓ విజయలక్ష్మి, జెడ్పి సీఈఓ రామిరెడ్డి, డిఆర్డీఓ కౌసల్యాదేవి, డిబిసిడిఓ పుష్పాలత, కలెక్టరేట్ ఏ.ఓ విశ్వ ప్రసాద్, ఇతర అధికారులు, సంఘ నాయకులు, కలెక్టరేట్ లోని వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.



TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS GRAPHICS
H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST:MANDAL DIST: MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506 101